ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 29-10.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మోంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ కేంద్రం మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.
2. మొంథా తుపాన్ ప్రభావంతో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 125 రైళ్లు రద్దయ్యాయి. మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు.
3. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కండ్లలాంటివని, అదికారులు దీనిని గ్రహించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.
4. 2030 నాటికి రాష్ట్రాన్ని దేశానికి ఏరో ఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

---------------------------

**మోంథా** - వర్షాలు:

మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల రేపటి వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. తుపాను తీరం దాటిన తర్వాత, ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ లోని నర్సాపూర్ కు 80 కి.మీ. దూరంలో, కాకినాడ కు100 కి.మీ. దూరంలో, మచిలీపట్నం కు 90 కి.మీ. దూరంలో, విశాఖపట్నం కు 230 కి.మీ. దూరంలో అలాగే, ఒడిశాలోని గోపాల్‌పూర్ కు 460 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది గంటకు 15 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. తుఫాను తీవ్ర వాయుగుండంగా మరింత బలహీనపడి, కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా ఉత్తర

వాయువ్య దిశగా ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని జనగామ, హన్మకొండ, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. అలాగే, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సహా 13 జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ 13 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మిగిలిన జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని యెల్లో అలర్ట్ జారీచేసింది.

కాగా, ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు బయటకు రావద్దనీ, మోటారు పడవల్లో ప్రయాణించవద్దనీ, సురక్షిత ప్రదేశాలకే పరిమితం కావాలని అధికారులు విజ్నప్తి చేశారు. ఇలా ఉండగా ఈ ఉదయం నుంచీ రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షపాతం నమోదవుతోంది. యాదాద్రి భువనగిరి జిలా అడ్డగూడూరు వద్ద ఈ మధ్యాహ్నం వరకు అత్యధికంగా 116 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, మహబూబాబాద్, సూర్యపేట్, జనగాం, నల్గొండ వరంగల్ జిల్లాల్లో పలు చోట్ల 65 మిల్లీ మీటర్లకంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ ముషీరాబాద్ లో అత్యధికంగా 20.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నగరవ్యాప్తంగా తేలికపాటి జల్లులు కురుస్తూనే ఉన్నాయి.

**MSL/Desk**

-----------------------

**రైల్వే**

తుపాను కారణంగా దక్షిణ మధ్య రైల్వే పలు గమ్యస్థానాలకు వెళ్లే 125 రైళ్లను రద్దు చేసింది. మరో 18 రైళ్లను దారి మళ్లించింది. అలాగే, 25 రైళ్ల సమయాల్లో మార్పు చేసింది. డోర్నకల్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్లలో ట్రాక్ పై నీరు చేరడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పరిస్థితిని చూసి ఈనెల 31 తర్వాత రైళ్ల పునరుద్ధరణ తదితర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

**ఎస్డీపీ**

-----------------------------

**ఎన్డీఆర్ఎఫ్**

మోంథా తుపాను నేపథ్యంలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఐదు బృందాలను తెలంగాణలో మోహరించాయి.

**ఎస్ఎస్డీ**

----------------------

**యాదాద్రి**

హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీ నది ప్రవాహం వేగం పెరిగింది. దీని ప్రభావంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం రుద్రవెల్లి శివారులో లో-లెవెల్ వంతెనపైగా మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలోని భద్రచలానికి దక్షిణ ఆగ్నేయంగా 50 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఖమ్మంకు 110 కిలో మీటర్లు, ఒడిషాలోని మల్కాన్ గిరికి 130 కిలో మీటర్ల దూరంలో నిలిచి ఉంది.

**పీటీసీ యాదాద్రి**

---------------------

**సెలవు**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈరోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ సహా మరికొన్ని జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఇచ్చారు.

**పీటీసీ యాదాద్రి, ఖమ్మం, సూర్యాపేట, వనపర్తి, నల్గొండ**

-----------------------------

**విమానాలు**

మొంథా తుఫాన్ ప్రభావంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు నిన్న తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రికి వెళ్లి రావాల్సిన 18 విమాన సర్వీసులు రద్దయ్యాయి.

**డెస్క్**

----------------------

**సంజయ్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కండ్లలాంటివని, అదికారులు దీనిని గ్రహించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ - దిశా సమీక్ష సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ ఆడిటోరియంలో జరుగుతోంది. ఈసమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి మాట్లాడుతూ....

**బైట్ - బండి సంజయ్ కుమార్**

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల కలెక్టర్ లు అదనపు కలెక్టర్ లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు  పాల్గొన్నారు.

**పీటీసీ కరీంనగర్**

---------------------------

**ఏరోస్పేస్**

ఏరో స్పేస్లో కొత్త పెట్టుబడులు వచ్చేలా సమగ్రమైన రోడ్మ్యాప్ను తయారు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2030 నాటికి రాష్ట్రాన్ని దేశానికి ఏరో ఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్, సాఫ్రాన్ ఎయిర్క్రాఫ్ట్ ఇంజిన్స్ కలిసి 425 కోట్ల రూపాయలతో ఆదిబట్లలో ఏర్పాటు చేసిన 'ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపొనెంట్స్' తయారీ యూనిట్ను ఆయన హైటెక్ సిటీ నుంచి వర్చువల్గా నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కొత్త తయారీ

యూనిట్లో ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలు లీప్ ఇంజన్ల తయారీలో వినియోగించే బేరింగ్ హౌసింగ్, లో ప్రెషర్ టర్బైన్ షాఫ్ట్ తయారవుతాయన్నారు. ఫలితంగా తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. గ్లోబల్ 'ఏరోస్పేస్- డిఫెన్స్ స్పేస్' హబ్ గా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**డెస్క్**

---------------------------

**ప్రచారం**

హైదరాబాద్ అభివృద్ధి కోసం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిన్న చేపట్టిన మాస్ క్యాంపెయిన్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేండ్లు బీఆర్ఎస్, రెండేండ్లుగా కాంగ్రెస్ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

**పీఎస్**

----------------------------

**జూబిలీ హీల్స్-ప్రచారం:**

అధికార కాంగ్రెసు పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున మంత్రి అనసూయా సీతక్క, ములుగు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.

BRS కార్యనిర్వాహక అధ్యక్షులు K తారక రామారావు వివిధ వర్గాల ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ, పార్టీ అభ్యర్థికి మద్దతు కోరుతున్నారు.

**MSL**

---------------------

**సర్టిఫికెట్లు**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ISO సర్టిఫికెట్లు దక్కాయి. ఈ రెండు సర్టిఫికెట్లను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి, మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డికి అందజేశారు. విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, సబ్‌స్టేషన్ నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతను గుర్తిస్తూ ISO 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేట్ లభించడం ఎంతో గర్వ కారణమని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ఉద్యోగుల భద్రతపై తీసుకుంటున్న చర్యలకు గాను, సంస్థ అనుసరిస్తున్న సురక్ష ప్రమాణాలను గుర్తిస్తూ ISO 45001:2018 ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సర్టిఫికేట్ కూడా లభించిందని పేర్కొన్నారు.

**పీఎస్**

---------------------

**వారోత్సవాలు**

పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లాలోని గుడిపేట 13వ బెటాలియన్లో కమాండెంట్ పి. వెంకటరాములు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ విభాగంలోని పరికరాలను ప్రదర్శిస్తూ రాష్ట్రంలో సంభవించే విపత్తులను ఎలాంటి విధానాలతో ఎదుర్కొంటారో, ప్రజల ప్రాణాలను రక్షిం చేందుకు ఏ పరికరాలను ఎక్కడ వినియోగిస్తారో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వివరించారు.

**పీటీసీ మంచిర్యాల**

------------------------

**కోడ్**

రాజన్న సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ చేనేత మగ్గంపై క్యూఆర్ కోడ్ తో శాలువా నేశారు. ఈ సందర్భంగా నల్ల విజయ్ కుమార్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ - నల్ల విజయ్**

**పీటీసీ సిరిసిల్ల**

--------------------------